


We are delighted to announce a strategic partnership with KPMG in India, in collaboration with byteXL, to launch the Future Ready Professionals Programme.

This collaboration marks a significant step towards empowering students with industry-aligned learning, future-focused skills, expert mentorship, and enhanced employability.

Together, we are shaping a generation of future-ready professionals equipped to meet the evolving demands of the world of work.

A heartfelt thank you to byteXL & KPMG in India for partnering with us on this transformative journey! □




AUTONOMOUS
MLEW
MALINENI
AUTONOMOUS
MLEW
byteXL
KPMG in India
PRESENTS
CAREER CATALYST
2026
SHAPING
FUTURE READY
PROFESSIONALS
AT
MALINENI


AUTONOMOUS
MLEW
MALINENI
byte XL
KPMG in India
PRESENTS
CAREER CATALYST
2026
SHAPING
MALINENI
RE READY
FESSIONALS
AT
ALINENI LAKSHMAIAH
OMEN'S ENGINEERING COLLEGE


MALINENI


MALINENI
byteXL KPMG in India
PRESENTS
CAREER CATALYST 2026
SHAPING
UTURE READY
PROFESSIONALS
AT
MALINENI LAKSHMAIAH
WOMEN'S ENGINEERING COLLEGE
MALINENI

byteXL | KPMG in India

PRESENTS

# CAREER CATALYST 2026

## SHAPING FUTURE READY PROFESSIONALS

AT

## MALINENI LAKSHMAIAH
WOMEN'S ENGINEERING COLLEGE



సాక్షి

పక్కన పెట్టిన టాయ్ ట్రైన్

విరిగిపోయిన ఆట వస్తువులు

# సాంకేతిక నైపుణ్యాలు పెంచుకోవాలి

**కేఎంపీజీ ఇన్ ఇండియా**
**టెక్నికల్ డైరెక్టర్ అమిత్ చౌదరి**

**ప్రత్తిపాడు:** ఇంజినీరింగ్ విద్యార్థులకు సాంకేతిక నైపుణ్యాలతో పాటు సమస్యలను పరిష్కరించగలిగే నేర్పు పెంచుకోవాలని కేఎంపీజీ ఇన్ ఇండియా టెక్నికల్ డైరెక్టర్ అమిత్ చౌదరి అన్నారు. వట్టిచెరుకూరు మండలం పుల్లడిగుంట మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం బైట్ ఎక్సెల్ మరియు కెపిఎంజీ ఇన్ ఇండియా సహకారంతో ఫ్యూచర్ రెడీ ప్రొఫెషనల్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కెఎంపీజీ ఇన్ ఇండియా టెక్నికల్ డైరెక్టర్ అమిత్ చౌదరి మాట్లాడుతూ వాట్ మేక్స్ స్టూడెంట్స్ ఎంప్లాయబుల్ ఇన్ ద ఏజ్ ఆఫ్ ఏఐ అనే అంశంపై అవగాహన కల్పించారు. యువతకు సాంకేతిక నైపుణ్యాలతో పాటు సమస్య పరిష్కారం, అనుకూలత, వ్యాపార అవగాహన వంటి అంశాలపై వివరించారు. బైటెక్స్ ఎక్సెల్ కో–ఫౌండర్, సీఎస్ఓ తాడేపల్లి శ్రీచరణ్ మాట్లాడుతూ విద్యార్థులకు పరిశ్రమ ఆధారిత శిక్షణ, ప్రాజెక్టులపై తెలియజేశారు. అనంతరం కేఎంపీజీ ఆధ్వర్యంలో ఇన్‌సైడ్ రియల్ కన్సల్టింగ్ ఎంగేజ్‌మెంట్ అనే పరిశ్రమ వర్క్‌షాప్ చేపట్టారు. చైర్మన్ మలినేని పెరుమాళ్లు మాట్లాడుతూ కెరీర్ క్యాటలిస్ట్–2026లో భాగంగా విద్యార్థులను పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దడం, ఉద్యోగ నైపుణ్యాలను పెంపొందించడమే కార్యక్రమం ప్రధాన లక్ష్యమని చెప్పారు. కేఎంపీజీ ఇన్ ఇండియాతో కీలక ఎంవోయూను కుదుర్చుకున్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



**కేఎంపీజీ ఇన్ ఇండియాతో ఎంవోయూ కుదుర్చుకుంటున్న చైర్మన్ మలినేని పెరుమాళ్లు**

# నేతాజీ సుభాష్ చంద్రబోస్‌కు ఘన నివాళి

**పొన్నూరు:** దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్ వారితో అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప స్వాతంత్ర సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని వైఎస్సార్ సీపీ రాష్ట ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్.



# బైటెక్సల్ భాగస్వామ్యంతో విద్యార్థులకు పరిశ్రమోన్నత భవిష్యత్తుకు బాట

**ప్రత్తిపాడు (వట్టిచెరుకూరు), ఆగస్టు18, ప్రభాతవార్త :** బైటెక్సల్, ఇండియా కెపిఎంజిల భాగస్వామ్యంతో విద్యార్థులకు పరిశ్రమోన్నత భవిష్యత్తుకు బాట వేయనున్నట్లు మలినేని విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ పెరుమాళ్ళు పేర్కొన్నారు. మండలంలోని పుల్లడిగుంట గ్రామ పరిధిలోని మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం బైటెక్సల్, మరియు కేపీఎంజి ఇన్



ఇండియా సహకారంతో ఫ్యూచర్ రెడీ ప్రొఫెషనల్స్ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డాక్టర్ పెరుమాళ్ళు మాట్లాడుతూ..కెరీర్ కాటలిస్ట్ 2026లో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమం విద్యార్థులను పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దడం, ఉద్యోగ నైపుణ్యాలను పెంపొందించడం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. పరిశ్రమ-విద్యాసంస్థల భాగస్వామ్యం ద్వారా విద్యార్థులకు ఆచరణాత్మక నైపుణ్యాలు, మెరుగైన కెరీర్ అవకాశాలు లభిస్తాయని తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇండియా కేపీఎంజి టెక్నికల్ డైరెక్టర్ అమిత్ చౌదరి హాజరై మాట్లాడుతూ..వాట్ మేక్స్ స్టూడెంట్స్ ఎంప్లాయబుల్ ఇన్ ది ఏజ్ ఆఫ్ ఏఐ? అనే అంశంపై కీలక ఉపన్యాసం అందించారు. మరో అతిథి బైటెక్సెల్ కోఫౌండర్ మరియు సిఎస్ఓ శ్రీ చరణ్ తాడేపల్లి మాట్లాడుతూ.. ఫ్యూచర్ రెడీ ప్రొఫెషనల్స్ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు పరిశ్రమ ఆధారిత శిక్షణ, ప్రాజెక్టులు మరియు అనుభవాత్మక అభ్యాసం అందించనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో భాగంగా కేపీఎంజి ఆధ్వర్యంలో ఇన్సైడ్ ఏ రియల్ కన్సల్టింగ్ ఎంగేజ్మెంట్ అనే పరిశ్రమ వర్క్‌షాప్ నిర్వహించారు. విద్యార్థులు సిమ్యులేటెడ్ బిజినెస్ ఛాలెంజ్‌పై పనిచేస్తూ సమస్య పరిష్కారం, డేటా ఆధారిత నిర్ణయాలు మరియు వ్యాపార సిఫారసులపై ప్రత్యక్ష అనుభవం పొందారని చెప్పారు.అలాగే వాట్ ఉయి విష్ ఉయి కేన్యూ ఇన్ కాలేజీ అనే ఫైర్‌సైడ్ సంభాషణలో కెరీర్, పరిశ్రమ అంచనాలు, ఏఐ మరియు భవిష్యత్ అవకాశాలపై చర్చ జరిగిందని వెల్లడించారు. కార్యక్రమం ముగింపులో విద్యార్థులు ఇండస్ట్రీ రెడీ ప్లేడ్జి స్వీకరించి నిరంతర అభ్యాసం, సమస్య పరిష్కారం, అనుకూలత మరియు వృత్తి నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడానికి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం విద్యార్థులను ఫ్యూచర్ రెడీ ప్రొఫెషనల్స్ కోహోర్ట్ 2026లోకి అధికారికంగా స్వాగతించారు. కార్యక్రమం ద్వారా విద్యార్థులకు శిక్షణ, ప్రాజెక్టులు, మెంటారింగ్, పరిశ్రమ అనుభవం, సామర్థ్య అంచనా ద్వారా క్యాంపస్ నుంచి కార్పొరేట్ ప్రపంచానికి బలమైన మార్గాన్ని అందించనున్నట్లు తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జెట్టి అప్పారావు, డైరెక్టర్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు, ఇంజనీరింగ్ డాక్టర్ పి. రమేష్ బాబు, వివిధ శాఖల హెచ్వోడీలు, అధ్యాపక ఆధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీలు, తదితరులు పాల్గొన్నారు.